GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

T MEDIA టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్ : బుధవారం- జనవరి 24-2024 పేజీలు : 2

## సీఎం రేవంత్ రెడ్డి కలిసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు..



**టీ మీడియా, జనవరి 23, హైదరాబాద్:** దావోస్ పర్యటన ముగించుకుని హైదరాబాద్ వచ్చిన సీఎం రేవంత్ రెడ్డితో నలుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు భేటీ కావటం చర్చనీయాంశం అయ్యింది. హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని సీఎం ఇంట్లోనే.. ఈ నలుగురు ఎమ్మెల్యే సమావేశం అయ్యారు. సీఎంను కలిసిన వారిలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, పఠాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు ఉన్నారు. రాబోయే లోక్ సభ ఎన్నికలపై బీఆర్ఎస్ పార్టీలో సమీక్షలు జరుగుతున్న సమయంలోనే.. నలుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు.. సీఎం రేవంత్ రెడ్డితో భేటీ కావటం ఆసక్తిగా మారింది. నియోజకవర్గంలోని సమస్యలు, అభివృద్ధిపై చర్చించేందుకు.. మర్యాదపూర్వక భేటీ అని చెబుతున్నా రాజకీయంగా మాత్రం సంచలనంగా మారింది.

# మెగా' మట్టి దోపిడీ

## అధికార యంత్రాంగానికి మామూళ్లు...?



- లైజనింగ్, హైవే మేనేజర్ల చేతివాటం
- పరిమితికి మించి తవ్వకాలు
- రోడ్లు, వీధులు ధ్వంసం
- వ్యతిరేకత వచ్చిన లెక్కచేయని వైనం

**టీ మీడియా, జనవరి 23, శ్రీకాళహస్తి :** జాతీయ రహదారి పనుల విస్తరణ పేరిట ఆ పనులు చేపడుతున్న మెగా కంపెనీ మట్టి దోపిడీకి పాల్పడుతోందన్న విమర్శలు వస్తున్నాయి. అనుమతులు లేకున్నా పరిమితికి మించి ఇబ్బడి ముబ్బడిగా మట్టి తవ్వకాలు చేస్తూ అటు పర్యావరణానికీ, ఇటు గ్రామీణులకు ముప్పు తెచ్చి పెడుతున్నారంటూ ప్రజలు మండిపడుతున్నారు. అనుమతులు ఒకచోట.. తవ్వేది మరోచోట..! అనుమతులున్న చోట పరిమితులు దాటి అపరిమితంగా తవ్వకాలు చేస్తూ మెగా మట్టి దోపిడీకి తెగబడుతున్నారన్న ఆరోపణలు పెచ్చుమీరుతున్నాయి. ప్రభుత్వ భూముల్లో, చెరువుల్లో మట్టి తవ్వే క్రమంలో ఆయా గ్రామాల ప్రజలు, రైతుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్నా మెగా యాజమాన్యం లెక్కచేయడం లేదు. మెగా యాజమాన్యానికి స్థానిక అధికార పార్టీ నేతల అండతో పాటు ప్రభుత్వ యంత్రాంగం ఆశీస్సులు మెండుగా ఉండటంతో వారు ఆడిందే ఆటగా, పాడిందే పాటగా మారుతోందన్న విమర్శలు ఉన్నాయి.

### లైజనింగ్, హైవే మేనేజర్ల చేతివాటం

జాతీయ రహదారి నిర్మాణంలో నాణ్యత కల్గిన సబ్‌గ్రేడ్ గ్రావెల్‌ను మాత్రమే వాడాలన్న నిబంధన ఉంది. అది అందుబాటులో లేకుంటే రెండో రకం గ్రావెల్‌ను అయినా వాడాల్సి ఉంటుంది. అయితే కొందరు లైజనింగ్, హైవే మేనేజర్లు రోడ్డు నిర్మాణంలో సుద్ద, మట్టి కలిసిన నాణ్యతలేని మట్టిని రోడ్డు నిర్మాణానికి వాడుతున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. రోడ్డు నిర్మాణంలో గ్రావెల్‌కు బదులు మట్టి వాడితే భవిష్యత్తులో కుంగే అవకాశాలున్నాయని నిపుణులు చెబుతున్న మాట. అంతేకాకుండా మెగా ఇంజనీరింగ్ సిబ్బంది రైతుల వద్ద మట్టి తవ్వేందుకు అనుమతులు తీసుకుని వారికివ్వాల్సిన కిరాయి కంటే తక్కువే చెల్లిస్తున్నారన్న విమర్శలు వస్తున్నాయి. సాధారణంగా ఒక రైతులకు క్యూబెక్ మీటరుకు రూ.70 చెల్లించాల్సి ఉంటే మెగా యాజమాన్యం కనీసర రూ.ఏడు కూడా చెల్లించడం లేదని రైతులు వాపోతున్నారు. ఆ కిరాయి కూడా సకాలంలో చెల్లించడం లేదనీ, మధ్యలో దళారులను నియమించుకుని ధగా చేసుస్తున్నారని మండిపడుతున్నారు. తిరుపతి జిల్లా నాయుడుపేట నుంచి రేణిగుంట వరకు వందల మంది రైతులకు బకాయి పడ్డారని సమచారం. ఒక వేళ చెల్లించినా అరకొరగానే బిల్లులు చెల్లించి చేతులుకుంటున్నారని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒక ఎకరంలో మట్టిని/గ్రావెల్‌ను తవ్వితే రైతుకు రూ. రెండు లక్షల వరకు కిరాయి చెల్లించాల్సి ఉంటుంది. అయితే మెగా అధికారులు కేవలం రూ.20 నుంచి రూ.30 వేలు చెల్లిస్తుండటం గమనార్హం. ఇక చెరువులు, ప్రభుత్వ భూముల్లో అధికారపార్టీ నాయకులకు వాటాలిచ్చి నచ్చినంత తవ్వుకుని తరలిస్తున్నారన్న విమర్శలున్నాయి.

### రోడ్లు, వీధులు ధ్వంసం

జాతీయ రహదారి నిర్మాణానికి అవసరమైన మట్టిని తవ్వే క్రమంలో మెగా యాజమాన్యం జెసిబిలు, ప్రొక్లేయిన్లు, భారీ టిప్పర్లను వినియోగిస్తుంది. పగలూ రాత్రీ తేడా లేకుండా చెరువులు, ప్రభుత్వ భూములు, రైతుల పొలాలనుంచి మట్టిని తరలించేందుకు ఆయా గ్రామాల రోడ్లను, వీధులను వినియోగిస్తుండటంతో ధ్వంసమయ్యే పరిస్థితి ఏర్పడింది. శ్రీకాళహస్తి మండలం ఉడమల పాడు నుంచి ఊరందూరు రోడ్డులో నిరంతరం టిప్పర్లు మట్టిని తరలిస్తుండటంతో రోడ్డు పూర్తిగా దెబ్బతింది. తొట్టంబేడు మండలం కాసరం పంచాయతీ కొండ్రాజుపల్లి చెరువు నుంచి అక్రమంగా మట్టిని తరలిస్తుండటంతో రైతులు, గ్రామస్తులు అడ్డుకున్నారు. కల్లిపూడి-శ్రీకాళహస్తి రోడ్డులో నిరంతరం మెగా టిప్పర్లు తిరుగుతుండటంతో రోడ్డు పూర్తిగా ధ్వంసమైంది. మెగా టిప్పరు ఢ కొన్ని బసవయ్యపాళెం చెక్ పోస్టు వద్ద ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. రైతు పొలాల్లో రెండు మీటర్ల లోతులో మాత్రమే తవ్వకాలు జరగాలన్న నిబంధనను పక్కన పెట్టేశారు. చెరువుల్లో మీటరు మేర లోతులో తవ్వకాలు చేయాల్సి ఉంది. అది కూడా కట్టకు, తూములకు దూరంగా చేపట్టాల్సి ఉంటుంది. ఆ నిబంధ నను కూడా మెగా యాజమాన్యం పెడ చెవిన పెడుతోంది. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి జాతీయ రహదారి నిర్మాణంలో మెగా సంస్థ చేస్తున్న మట్టి దోపిడీకి అడ్డు కట్ట వేసి నిబంధనల మేరకు నాణ్యతతోటి రహదారి నిర్మాణం జరిగేలా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## సీఎం రేవంత్ రెడ్డి..

# స్పెషల్ ఫోకస్...

- టీఎస్‌పీఎస్సీ చైర్మన్ రేసులో ఆ ముగ్గురు



**టీ మీడియా, జనవరి 23, హైదరాబాద్ :** తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ ఎంపికపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ఈ పదవిని కట్టబెడతారనే ప్రచారం నడుస్తోంది. టీఎస్‌పీఎస్సీ చైర్మన్ పదవి కోసం మొత్తం ముగ్గురు పేర్లను స్క్రీనింగ్ కమిటీ పరిశీలించినట్టు తెలుస్తోంది. అయితే గవర్నర్ ఆమోదానికి సింగిల్ నేమ్ సిఫారసు చేశారని.. అది కూడా మాజీ డీజీపీ మహేందర్ రెడ్డిదేనని తెలుస్తోంది. చైర్మన్ పదవి కోసం 50మంది.. సభ్యుల కోసం 321 మంది దరఖాస్తు చేసుకున్నారు. చైర్మన్ నియామకం కోసం సీఎస్ శాంతి కుమారి, న్యాయశాఖ కార్యదర్శి, సాధారణ పరిపాలన శాఖ కార్యదర్శితో కూడిన స్క్రీనింగ్ కమిటీ సమావేశమై దరఖాస్తుల్ని పరిశీలించారు. చైర్మన్ పదవి కోసం మహేందర్ రెడ్డితో పాటు ఓ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి.. మరో రెండు నెలలలో పదవి విరమణ చేయనున్న ఐఏఎస్ అధికారి పేర్లను ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. అసెంబ్లీ ఎన్నికల ముందు తాము అధికారంలోకి వస్తే యూపీఎస్సీ తరహాలో టిఎస్పీఎస్సీ ప్రక్షాళన చేస్తామని.. విద్యార్థులకు, నిరుద్యోగులకు రేవంత్ రెడ్డి హామీనిచ్చారు. దీంతో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే టిఎస్పీఎస్సీపై సీఎం రేవంత్ ప్రత్యేక దృష్టి పెట్టారు. టిఎస్పీఎస్సీలో ప్రతీ పరీక్ష పారదర్శకంగా నిర్వహించాలని భావిస్తున్నారు. ఇందులో భాగంగా చైర్మన్‌గా ఎవర్ని నియమిస్తారన్నది ఆసక్తికరంగా మారింది. గతంలో ప్రశ్నపత్రాల లీకేజీ వ్యవహారంలో టీఎస్‌పీఎస్సీపై పెద్దఎత్తున విమర్శలు వచ్చాయి. అలాంటి తప్పిదాలకు ఆస్కారం లేకుండా పరీక్షలను పారదర్శకంగా.. కట్టుదిట్టంగా నిర్వహించాలని భావిస్తోంది ప్రభుత్వం. మొత్తానికి గవర్నర్ ఆమోదానికి సిఫారసు చేసిన ఆ సింగిల్ నేమ్ ఎవరిదన్నది ఇంట్రెస్టింగ్‌గా మారింది.



## ఫిబ్రవరి నుంచే 200 యూనిట్ల

# ఉచిత విద్యుత్

- మంత్రులు కోమటిరెడ్డి, శ్రీధర్ బాబు,

**టీ మీడియా, జనవరి 23, హైదరాబాద్ :** రాష్ట్రంలో వచ్చే నెల నుంచే 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెల్లడించారు. గాంధీ భవన్‌లో ఆరు గ్యారెంటీల అమలుపై కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో కమిటీ సమావేశమైంది. మంత్రులు కోమటిరెడ్డి, శ్రీధర్ బాబు, కాంగ్రెస్ తెలంగాణ వ్యవహారాల ఇంచార్జ్ దీపాదాస్ మున్షీ, ఇతర సభ్యులు పాల్గొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు.. వాటి అమలుపై కమిటీ చర్చించింది. అనంతరం కోమటిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ వంద రోజుల్లో తాము ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేర్చుతామని స్పష్టం చేశారు. ఉచిత బస్సు ప్రయాణంతో పాటు పలు హామీలు నెరవేర్చామని, మిగతా వాటిని గడువులోగా అమలు చేస్తామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామన్నారు. వచ్చేనెల నుంచి ఉచిత విద్యుత్ పథకం అమలు చేస్తామన్నారు. హామీల అమలుపై ఎలాంటి అనుమానాలు అవసరం లేదని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం వైఖరి కారణంగా రాష్ట్రం అప్పుల పాలైందన్నారు. ఈ కారణంగానే హామీల అమలు జాప్యం అవుతోందని వెల్లడించారు. కాళేశ్వరం సహా గత ప్రభుత్వ పాలనలోని అన్ని అక్రమాలపై విచారణ ఉంటుందన్నారు. నిరుద్యోగ భృతి నుంచి డబుల్ బెడ్రూం ఇళ్ల వరకు అన్ని హామీలను గత బీఆర్ఎస్ ప్రభుత్వం విస్మరించిందని ఆరోపించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఒక్క లోక్ సభ సీటును కూడా గెలుచుకోందని వ్యాఖ్యానించారు

## ప్రభుత్వ కార్యక్రమంగా మార్చేశారు

### ఇది రాజ్యాంగ విరుద్ధం

- మతం, ప్రభుత్వం మధ్య రేఖ పలచబడుతోంది
- అయోధ్య ప్రాణ ప్రతిష్టపై పినరయి విజయన్
- లౌకికవాద పరిరక్షణకు పునరంకితం కావాలని పిలుపు



**టీ మీడియా, జనవరి 23, తిరువనంతపురం :** భారతదేశ లౌకికవాద భావజాలానికి, రాజ్యంగ సూత్రాలకు, విలువలకు పునరంకితం కావాల్సిందిగా కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ ప్రజలకు పిలుపునిచ్చారు. లౌకికవాదం భారత రిపబ్లిక్‌కు ఆత్మ వంటిదని, మన జాతీయోద్యమ రోజుల నుండి మన గుర్తింపులో ఇది భాగంగా ఉందని అన్నారు. వివిధ మత విశ్వాసాలకు చెందిన వారు, ఏ మతానికి చెందని వారు కూడా ఆనాడు మన స్వాతంత్రోద్య మంలో భాగస్వాములయ్యారని, ఈ దేశం భారత సమాజం లోని అన్ని వర్గాల ప్రజలదని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ పేర్కొన్నారు. అయోధ్యలోని రామ మందిరంలో బాల రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట జరిగిన వెంటనే ఆయన ఒక సందేశాన్ని విడుదల చేశారు. మతాన్ని ప్రభుత్వంతో విడదీసే రేఖ రాన్రానూ సన్నబడి పోతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. భారతదేశ లౌకికవాదమంటే మతం, ప్రభుత్వం మధ్య స్పష్టమైన విభజన అని అర్థమంటూ ఆనాడు భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ ఉద్ఘాటించిన దానికి ఇది పూర్తి విరుద్ధంగా వుందని అన్నారు. పైగా ఇప్పటివరకు ఆ విభజనను బలంగా ఆచరించిన సాంప్రదాయం కూడా మనకు వుందని అన్నారు. కానీ ఈనాడు దేశంలో ఒక ఆరాధనా స్థలానికి సంబంధించిన మతపరమైన కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో ప్రభుత్వ కార్యక్రమంగా నిర్వహించిన దశలో మనం వున్నామని విజయన్ పేర్కొన్నారు. చాలామందిని ఈ కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా కూడా ఆలయ ట్రస్టు ఆహ్వానాలు పంపిందని అన్నారు. కానీ, మన రాజ్యాంగాన్ని పరిరక్షిస్తామని, కాపాడతామని ప్రతిన చేసిన వారిగా మనందరం ఈనాడు దేశ లౌకిక స్వభావానికి పునరంకితం కావాలని విజయన్ పునరుద్ఘా టించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి నిరాకరించడం ద్వారా మన రాజ్యాంగ బాధ్యతలను పరిరక్షించాలన్నారు. మతమనేది వ్యక్తిగత వ్యవహారం, ఈ దేశ ప్రజలు తమకు నచ్చిన మతాన్ని ఆచరించే, ప్రచారం చేసే పూర్తి స్వేచ్ఛ వుందని భారత రాజ్యాంగం స్పష్టంగా పేర్కొంటోంది. భారత రాజ్యాంగాన్ని పరిరక్షిస్తామని ప్రమాణం చేసిన వారందరూ మన పరిధుల్లోని ప్రతి ఒక్క వ్యక్తి ఈ హక్కును అనుభవించేలా చూడాల్సి వుంది. అదే సమయంలో ఒక మతాన్ని ఎక్కువ చేయడం, మరో మతాన్ని కించపరచడం చేయరాదని అన్నారు. మత, భాషా, ప్రాంతీయ లేదా వర్గాల వారీ వైవిధ్యతలను అధిగమించడం ద్వారా భారతదేశ ప్రజలందరిలో సోదర భావాన్ని, సామరస్యతను పెంపొందించడానికి రామమందిర ప్రారంభోత్స వాన్ని ఒక అవకాశంగా తీసుకుని మనం పనిచేయాల్సి వుందని విజయన్ ఆ సందేశంలో పేర్కొన్నారు. శాస్త్రీయన దృక్పథాన్ని, మానవతా వాదాన్ని, విచారణా స్ఫూర్తి, మరియు సంస్కరణలను అభివృద్ధిపరుచుకోవడంపైనే భారతదేశం అభివృద్ధి, సంక్షేమం ఆధారపడి వుందని విజయన్ స్పష్టం చేశార

# నకిలీ మందులపై డ్రగ్స్ కంట్రోల్ నజర్

## -ప్రభుత్వ ధరలకు మాత్రమే విక్రయించాలని డీజీ ఆదేశాలు



**టీ మీడియా, జనవరి 23,హైదరాబాద్, జనవరి 23:** డ్రగ్స్ మాఫియా రెచ్చిపోతున్న వేళ తెలంగాణ డ్రగ్స్ కంట్రోల్ డిజి కమల్ హాసన్ రెడ్డి కీలక విషయాలు వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం విధించిన రేట్లకు మాత్రమే మెడికల్ షాపులు మందులు విక్రయించాలని సూచించారు. ప్రజలకు నాణ్యమైన మందులు సరఫరా అయ్యేలా చూడటం డ్రగ్ కంట్రోల్ అధికారులగా అది తమ బాధ్యత అని చెప్పారు. డ్రగ్స్ అండ్ కాస్మొటిక్ యాక్ట్?ను పక్కాగా అమలు చేస్తున్నామన్నారు. గత 6 నెలల నుండి నకిలీ మందుల పై నిఘా పెంచామని తెలిపారు. గడిచిన 6 నెలల్లో నకిలీ మెడిసిన్ ఇంజక్షన్స్ సీజ్ చేసామన్నారు. దేశంలోని పలు ప్రాంతాల్లో నకిలీ మందులను తయారు చేసి హైదరాబాద్?లో అమ్ముతున్నట్లు గుర్తించామన్నారు. ఉత్తర ఖాండ్, హిమాచల్?ప్రదేశ్ కేంద్రంగా నకిలీ మందులు తయారు చేస్తున్నట్లు వెల్లడించారు. అలా ఇతర రాష్ట్రాల నుండి కొరియర్, ఎజెంట్ల ద్వారా హైదరాబాద్?కు దిగుమతి చేస్తున్నారని వివరించారు. రాష్ట్రంలో 42 వేల మందులు షాప్?లు ఉన్నట్లు తెలిపారు. నకిలీ మందులను తక్కువ ధరలకు విక్రయిస్తున్నారన్నారు. అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మెడికల్ షాపులపై నిఘా పెంచామన్నారు. గడిచిన ఆరు నెలల నుంచి మంచి ఫలితాలొస్తున్నట్లు ఆశాభావం వ్యక్తం చేశారు. రోడ్డు రవాణా ద్వారా కొరియర్ చేస్తున్న ముఠాలను పట్టుకున్నామన్నారు. వారిని విచారిస్తున్నట్లు తెలిపారు. మార్కెట్?లో వచ్చే నకిలీ మందులపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. డ్రగ్ కంట్రోల్?కి సంబంధించి ఒక వెబ్ సైట్ రూపొందించినట్లు తెలిపారు. ప్రజలు నకిలీ మందులు గుర్తించి తమకు సమాచారం అందించాలని కోరారు. తక్కువ ధరలకు మందులు ఇస్తున్నారని డిస్కౌంట్ల పేరుతో మోసపోకండని సూచించారు. ఎలాంటి సమాచారం ఉన్నా వెబ్ సైట్ లోని టోల్ ఫ్రీ నంబర్ కి కాల్ చేయాలని తెలిపారు.



## ప్రమాద వశాత్తు బావిలో పడి మహిళ మృతి

**టీ మీడియా, జనవరి 23, పెద్దపల్లి :** పెద్దపెల్లి జిల్లా ధర్మారం మండలం కటికెన పల్లి గ్రామానికి చెందిన మస్కం లక్ష్మి (70) అను అమె తన పొలానికి నీరు పెట్టడానికి వెల్లి ప్రమాద వశాత్తు కాలుజారి బావిలో పడి మృతి చెందిందని, మృతురాలు కుమారుడు రమేష్ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై టి సత్యనారాయణ తెలిపారు.

# భూ సమస్యల మిద సదస్సు



**టీ మీడియా, జనవరి 23, పెద్దపల్లి :** పెద్దపల్లి పట్టణంలో ఒక వేడుకల మందిరం లో సాదిక్ ఫౌండేషన్ వాయిస్ ఆఫ్ తెలంగాణ మరియు పద్మ హనుమయ్య ఫౌండేషన్ సంయుక్త గా భూ సమస్య ల మీద సదస్సు జరిగింది. ఈ సమావేశానికి పద్మ హనుమయ్య ఫౌండేషన్ కన్వీనర్ దాసరి ఉష అధ్యక్షత వహించగా హైకోర్ట్ న్యాయవాది, సాదిక్ ఫౌండేషన్ చైర్మన్ సాదిక్ అలీ ముఖ్యఅతిధి గా పాల్గొని ప్రసంగించారు. ధరణి విషయంలో కొత్త ప్రభుత్వం కమిటీ ఏర్పాటు ను స్వాగతిస్తూ కమిటీ అధ్యయనం పేరిట కాలయాపన చేయకుండ మధ్యంతర నివేదిక వెంటనే సమర్పించాలని కోరుతూ సాదా బైనామ దరఖాస్తులు 7 లక్షల వరకు 2020 సంవత్సరం నుండి పెండింగ్ లో ఉన్నందున ఆర్డినేన్సు ద్వారా 2020 రెవెన్యూ చట్టానికి సవరణ తేవడం ద్వారా లేదా కమిటీ లో న్యాయనిపుణుల అభిప్రాయం మేరకు వెంటనే ఈ దరఖాస్తులను పరిష్కారం చేయాలని దీనికి ఒక్క పైసా కూడా ఖర్చు కాదని, పైసా ఖర్చు లేకుండా లక్షలాది మందికి లబ్ది చేకూరే విషయ లో ధరణి కమిటీ దృష్టి సారించాలని ముచ్చట గా మూడు సార్లు సమావేశం జరిపిన ధరణి కమిటీ ఏమి చెప్పకుండా అధ్యయనం పేరిట కాలయాపన తగదని సాదిక్ అలీ అన్నారు.అయితే ఇట్టి అధికారిని ఉంచి ధరణి లో మార్పులు కష్టమని సాదిక్ అలీ అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ప్రధాన కార్యదర్శి ముత్యంరావు, పెద్దపల్లి బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు డివిఎస్ మూర్తి, బ్రాహ్మణపల్లి సర్పంచ్ మల్లేష్ , భూ పోరాట సమితి కూనారం గూళ్ల రాజు , బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిరవేణి స్వప్న , బొంకురెడ్డి, బొంకురెడ్డి. తదితరులు పాల్గొన్నారు .

# కేరళ ప్రభుత్వ నిరసన ప్రదర్శనకు స్టాలిన్‌కు ఆహ్వానం



**టీ మీడియా, జనవరి 23,న్యూఢిల్లీ :** కేంద్రం ఆంక్షలను వ్యతిరేకిస్తూ కేరళ ప్రభుత్వం చేపడుతున్న నిరసన ప్రదర్శనలో పాల్గొనాల్సిందిగా తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె. స్టాలిన్‌ను ఆహ్వానించారు. సోమవారం చెన్నైలో స్టాలిన్‌తో సమావేశమైన న్యాయశాఖ మంత్రి పి. రాజీవ్ విజయన్ ఆహ్వానాన్ని ఆయనకు అందజేశారు. కేంద్రం విధించిన ఆర్థిక ఆంక్షలను నిరసించాల్సిన అవసరాన్ని స్టాలిన్ సమర్థించారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కేంద్రానికి వ్యతిరేకంగా కేరళ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను కూడా రాజీవ్ స్టాలిన్‌కు వివరించారు. బిజెపియేతర రాష్ట్రాలపై కేంద్రం విధించిన ఆర్థిక ఆంక్షలకు వ్యతిరేకంగా రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయి విజయన్, మంత్రులు, ఇతర ప్రజా ప్రతినిధులు ఫిబ్రవరి 8న ఢిల్లీలో నిరసన ప్రదర్శన చేపడుతున్న సంగతి తెలిసిందే. అదే రోజు దేశవ్యాప్తంగా కేరళ సంఘీభావ దినోత్సవం నిర్వహించాలని తన అనుబంధ సంఘాలు, సమాఖ్యలకు సెంట్రల్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటియు) పిలుపునిచ్చింది.

# మహిళా సాధికారతే లక్ష్యం : సీఎం జగన్



**టీ మీడియా, జనవరి 23, అనంతపురం:** అనంతపురం జిల్లా ఉరవకొండలో మంగళవారం సీఎం జగన్ పర్యాటించారు. డ్వాక్రా సంఘాల ఖాతాల్లో సీఎం జగన్ బటన్ నొక్కి నగదు జమ చేశారు. వైఎస్సార్ ఆసరా అనే గొప్ప కార్యక్రమాన్ని పూర్తి చేయబోతున్నామని.. దేశంలో ఏ రాష్ట్రంలో కనిపించనంత తేడా ఏపీలో కనిపిస్తోందని ముఖ్యమంత్రి జగన్ పేర్కొన్నారు. మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తున్నామన్నారు. డ్వాక్రా మహిళల ఖాతాల్లో రూ.6,395 కోట్లు జమ చేశామని సీఎం వెల్లడించారు. వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా 79 లక్షల మంది మహిళలకు లబ్ధి చేకూరిందన్నారు.సీఎం జగన్ మాట్లాడుతూ.." ఎక్కడా వివక్ష చూపడం లేదు.. పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నాం.. ఆసరా కింద 56 నెలల్లో రూ. 25,571 కోట్ల రుణాల చెల్లింపు.. వైఎస్సార్ సున్నా వడ్డీ, వైఎస్సార్ ఆసరా ద్వారా మహిళల ఖాతాల్లోకి రూ.31 వేల కోట్లు బదిలీ.. జగనన్న అమ్మఒడి కింద రూ.26,067 కోట్లు అందించాం.. వైఎస్సార్ చేయూత ద్వారా మహిళా ఖాతాల్లో రూ.14, 129 కోట్లు జమ చేశాం.. గత ప్రభుత్వ హయాంలో మహిళలకు ఇలాంటి సంక్షేమ పథకాలు ఎందుకు అందలేదు.. ముఖ్యమంత్రి మారడం వల్లే ఇప్పుడు ప్రజలకు పథకాలు అందుతున్నాయి."అని సీఎం అన్నారు. గతంలో ప్రజాధనం దోచుకోవడం మాత్రమే ఉండేదన్నారు.

# జల్ జీవన్ మిషన్ పనులను పరిశీలించిన ఎంపీపీ



**టీ మీడియా, జనవరి 23, మహానంది:** మహానంది మండలం సీతారామాపురం గ్రామంలో చేపట్టుతున్న జల్ జీవన్ మిషన్ పథకం పనులను ఎంపీపీ బుడ్డారెడ్డి యశస్విని మంగళవారం పరిశీలించారు. ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి సురక్షిత మంచినీరు అందించాలనే సంకల్పంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జల్‌జీవన్ మిషన్ పథకాన్ని ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శివ నాగ జ్యోతి, విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి వెంకటయ్య, వైసిపి నాయకులు శేకర్ రెడ్డి, పాల్గొన్నారు.

# ఆడుదాం ఆంధ్ర క్రీడా కిట్లు పంపిణీ చేసిన ఎంపీపీ



**టీ మీడియా, జనవరి 23, మహానంది:** మహానంది మండలం తిమ్మాపురంలోని ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం ఎంపీపీ బుడ్డారెడ్డి యశస్విని చేతుల మీదుగా ఆడుదాం ఆంధ్ర కిట్లను పంపిణీ చేశారు. మండల స్థాయి క్రీడా పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు క్రికెట్, టెన్నిస్, వాలీబాల్, ఖోఖో, గేమ్స్‌కు సంబంధించిన కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ బుడ్డారెడ్డి యశస్విని మాట్లాడారు.. యువకుల్లో దాగున్న క్రీడ ప్రతిభను వెలికి తీసేందుకే, రాష్ట్ర ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర పేరుతో ప్రతిష్టాత్మకంగా పోటీలను నిర్వహిస్తున్నట్లు, క్రీడా సంస్కృతిని విస్తృతం చేసే దిశగా జగనన్న ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో [illegible] మహేశ్వర్ రెడ్డి, ఎంపీడీవో శివ నాగజ్యోతి, ఎవిఎస్ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా ఉద్యోగస్తురాలిని వేధిస్తున్న ఎస్సై

**-పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన బాధితురాలు.**




**టీ మీడియా, జనవరి 23,సుబేదారి:** కామంతో కళ్లు మూసుకుపోయిన ఓ ఎస్సై మహిళా ఉద్యోగి పై కన్నేశాడు. ఆమెతో పరిచయం పెంచుకుని లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు. ఇంకేముంది కథ అడ్డం తిరిగింది. ఆ ఎస్సై పై పోలీస్?స్టేషన్లో కేసు నమోదైంది. ఈ ఘటన వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో జరిగింది. కాకతీయ యూనివర్సిటీ పోలీస్?స్టేషన్?లో విధులు నిర్వహిస్తున్న అనిల్ అనే సబ్ ఇన్స్పెక్టర్?పై సుబేదారి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదైంది.

మహిళా ఉద్యోగస్తురాలిని వేధిస్తున్న ఎస్సై.. పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన బాధితురాలు..కామంతో కళ్లు మూసుకుపోయిన ఓ ఎస్సై మహిళా ఉద్యోగి పై కన్నేశాడు. ఆమెతో పరిచయం పెంచుకుని లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు. ఇంకేముంది కథ అడ్డం తిరిగింది. ఆ ఎస్సై పై పోలీస్?స్టేషన్లో కేసు నమోదైంది. ఈ ఘటన వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో జరిగింది. కాకతీయ యూనివర్సిటీ పోలీస్?స్టేషన్?లో విధులు నిర్వహిస్తున్న అనిల్ అనే సబ్ ఇన్స్పెక్టర్?పై సుబేదారి పోలీస్?స్టేషన్ లో కేసు నమోదైంది. కాకతీయ యూనివర్సిటీ పీఎస్?లో పనిచేస్తున్న ఎస్సై అనిల్ ఓ మహిళా ఉద్యోగిని పట్ల వేధింపులకు గురిచేశాడని బాధితురాలు సుబేదారి పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ జరుపుతున్నారు.గత అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపును వరంగల్ ఎనుమాముల మార్కెట్ చేపట్టారు. ఈ సమయంలో ఇరిగేషన్ శాఖలో పనిచేస్తున్న ఓ మహిళా ఉద్యోగి అక్కడ ఎన్నికల విధులు నిర్వహించారు. అదే చోట పోలీసు బందోబస్తు నిర్వహించిన ఎస్సై అనిల్ సదరు మహిళతో పరిచయం పెంచుకున్నాడు. ఆమెతో వాట్సప్ ద్వారా సందేశాలు పంపడం ప్రారంభించాడు. ఆమె తన కార్యాలయానికి వెళ్లే సమయంలో తరచూ వెంటపడేవాడు. పరిచయాన్ని అతి చనువుగా తీసుకుని ఆ మహిళ పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడంతో బాధితురాలు భయపడి తన భర్తకు విషయం చెప్పింది. ఆయన ఎస్సైని నిలదీశారు. ఉద్యోగిని భర్తను సైతం బెదిరించినట్లు సమాచారం.దీంతో బాధితురాలు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. తనను కులం పేరుతో దూషించారని బాధితురాలి భర్త ఫిర్యాదు చేయడంతో ఎస్సై అనిల్?పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుతో పాటు, వేధింపుల కేసు కూడా నమోదైంది. బాధ్యత కలిగిన ఎస్సై ఇలా ప్రవర్తించడంపట్ల వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో చర్చనీయాంశమైంది. ఈ ఘటనపై ఉన్నతాధికారులు సైతం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్సైపై శాఖాపరమైన చర్యలు తీసుకునే సిద్ధమవుతున్నారని సమాచారం.

# చైనాలో 7.2 తీవ్రతతో భారీ భూకంపం

## ఢిల్లీలోనూ ప్రకంపణలు




**టీ మీడియా, జనవరి 23, న్యూఢిల్లీ:** చైనాలో అర్ధరాత్రి వేళ భారీ భూకంపం వచ్చింది. సోమవారం అర్ధరాత్రి తర్వాత దక్షిణ జిన్‌యాంగ్ ప్రాంతంలో భూమి కంపించింది. దీని తీవ్రత 7.2గా నమోదయింది. భూ అంతర్భాగంలో 80 కిలో మీటర్ల లోతులో కదలికలు సంభవించాయని నేషనల్ సెంటర్ ఆఫ్ సీస్మోలజీ తెలిపింది. ఈ భూకంప తీవ్రత మన దేశ రాజధాని ఢిల్లీని కూడా తాకింది. ఢిల్లీ దాని పరిసర ప్రాంతాల్లో బలమైన భూప్రకంపనలు సంభవించాయి. దీంతో ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. కాగా, చైనాలో భూకంపం కారణంగా కిర్గిజిస్తాన్-జిన్‌జియాంగ్ సరిహద్దుల్లో పలువురు గాయపడ్డారు. ఇండ్లు కూడా కూలిపోయాయని అధికారులు తెలిపారు. భూకంపం కారణంగా రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. జిన్‌జియాంగ్ పరిధిలో 27 రైళ్లను రైల్వే శాఖ నిలిపివేసింది. భూప్రకంపనలు సంభవించిన ప్రాంతంలో అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. వాయవ్య చైనాలో మొత్తం 14 సార్లు భూమి కంపించిందని చైనీస్ మీడియా వెల్లడించింది. వాటి తీవ్రత 3.0 నుంచి అంతకంటే ఎక్కువగా నమోదయిందని పేర్కొన్నాయి. అత్యధికంగా 5.3 తీవ్రత రికార్డయిందని తెలిపాయి. భూకంపం కేంద్రం ఉషు కౌంటీకి సమీపంలో ఉన్నదని వెల్లడించాయి. ఇక కజఖిస్థాన్‌లో కూడా 6.7 తీవ్రతతో భూమి కంపించిందని అత్యవసర శాఖ ప్రకటించింది. దీంతో దేశంలోని అతిపెద్ద నగరమైన అల్మటీలో ప్రజలు ఇండ్ల నుంచి పరుగులు తీశారని పేర్కొంది.

# మేఘాలయ యూనివర్శిటీలోకి అనుమతి నిరాకరణపై రాహుల్ ధ్వజం



**టీ మీడియా, జనవరి 23, గువహటి :** మేఘాలయ యూనివర్శిటీలోకి కేంద్రం అనుమతి నిరాకరించడంపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ధ్వజమెత్తారు. విద్యార్థులతో ముఖాముఖీపై కేంద్ర హోం మంత్రి అమిత్‌షా సూచనల మేరకే అధికారులు ఆంక్షలు విధించారని మండిపడ్డారు. అస్సాం-మేఘాలయ సరిహద్దులో విద్యార్థులు, కార్యకర్తలను ఉద్దేశించి మంగళవారం ఆయన ప్రసంగించారు. మేఘాలయలోని సైన్స్ అండ్ టెక్నాలజీ యూనివర్శిటీ విద్యార్థులు, పౌర సమాజ సభ్యులు మరియు పార్టీ ప్రతినిధులతో వేర్వేరుగా చర్చలు జరపాల్సి వుందని, అయితే యూనివర్శిటీ అనుమతిని వెనక్కి తీసుకుందని అన్నారు. అస్సాం ముఖ్యమంత్రి కార్యాలయం నుండి హోంమంత్రి యూనివర్శిటీ అధికారులకు ఆదేశాలను పంపారని రాహుల్ గాంధీ విమర్శించారు.నేను మీ యూనివర్శిటీకి వచ్చి ప్రసంగించాలని, మీ మాటలు వినాలని భావించాను. కానీ ఏమైంది. భారత హోంమంత్రి అస్సాం ముఖ్యమంత్రికి ఫోన్‌చేసి, సిఎంఒ నుండి యూనివర్శిటీకి ఫోన్ చేసి రాహుల్ గాంధీని విద్యార్థులతో మాట్లాడేందుకు అనుమతించవద్దు " అని చెప్పారని అన్నారు. " రాహుల్ గాంధీని అనుమతిస్తారా లేదా అనేది ముఖ్యం కాదు. మీకు నచ్చిన వారి ప్రసంగాలను వినేందుకు మీకు అవకాశం ఉండాలి. మీరు కోరుకున్నట్లుగా జీవించే స్వేచ్ఛ మీకు ఉండాలి" అని అన్నారు. " ఈ ఆంక్షలు కేవలం అస్సాంలోనే కాదు. భారతదేశంలోని ప్రతి పాఠశాల, కళాశాల, యూనివర్శిటీలోనూ ఇదే పరిస్థితి, ఈ దేశంలో విద్యార్థులు తమ సొంత ఆలోచనలను కలిగి ఉండకూడదు" అని మండిపడ్డారుమరోవైపు, రాహుల్ జోడో న్యాయ్ యాత్ర అస్సాం రాజధాని గువహటిలోకి ప్రవేశించకుండా పోలీసులు అడ్డుకున్నారు. బారికేడ్లను తోసివేస్తూ కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. దీంతో ఆ ప్రాంతంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ట్రాఫిక్ జామ్‌లను నివారించేందుకు యాత్రను నగరంలోకి అనుమతించబోమని గతంలో అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మ గతంలో పేర్కొన్నారు.అస్సాంలోని నాగావ్‌కు సమీపంలోని బోర్దువాలో ఉన్న శ్రీ శంకరదేశ్ సత్ర ఆలయాన్ని సందర్శించకుండా రాహుల్ గాంధీని స్థానిక పోలీసులు, అధికారులు సోమవారం అడ్డుకున్న సంగతి తెలిసిందే.

## చంద్రబాబుకు మరో స్టార్ కాంపైనర్ వచ్చేసింది :

కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిలపై పరోక్ష విమర్శలు చేశారు. ఏనాడూ మంచి చేయని చరిత్ర ఉన్న చంద్రబాబు కోసం పక్క రాష్ట్రం, పక్క పార్టీల్లోనూ స్టార్ క్యాంపెయినర్‌లు ఉన్నారని అన్నారు. మంచినే నమ్ముకున్న తనకు అలాంటి వాళ్ల అవసరం ఏమాత్రం లేదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. రాష్ట్రాన్ని చీల్చిన పార్టీలో కూడా చంద్రబాబు అభిమానులు కొందరు స్టార్ క్యాంపైనర్లుగా తయారయ్యారని ఆయన సెటైర్లు వేశారు. వై.ఎస్.షర్మిల, కాంగ్రెస్, బిజెపి, జనసేన పార్టీల పేర్లు ప్రస్తావించకుండా స్టార్ క్యాంపెయినర్లంటూ జగన్ పరోక్ష విమర్శలు చేశారు. చంద్రబాబును జాకీలు పెట్టి పైకెత్తేందుకు చాలామంది పనిచేస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. అమరావతిలో చంద్రబాబు భూములకు బినామీలు ఉన్నట్టే మనుషుల్లోనూ, ఇతర పార్టీల్లోనూ చంద్రబాబుకు కూడా స్టార్ క్యాంపెయినర్లు ఉన్నారని విమర్శించారు.

# జగదీష్ రెడ్డి జైలుకి వెళ్లడం కాయం

**- మంత్రి కోమటిరెడ్డి**



**టీ మీడియా, జనవరి 23, హైదరాబాద్ :** మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డిపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి విరుచుకుపడ్డారు. ఒక్క ఎమ్మెల్యేను కూడా గెలిపించుకోలేని అసమర్థ నాయకుడు.. ముగ్గురుని హత్య చేసిన కేసులో నిందితుడు, హంతకుడు అంటూ పరుషపదజాలంతో ఆరోపణలు గుప్పించారు.. హైదరాబాద్ లో ఆయన మంగళవారం మీడియాతో మాట్లాడుతూ రేపో మాపో జగదీశ్ రెడ్డి జైలుకు పోవడం ఖాయం అంటూ హెచ్చరించారు.. అతడి గురించి మాట్లాడటం వేస్ట్ అని మంత్రి పేర్కొన్నారు. ఏ ఆస్తిలేని మాజీ మంత్రి 80ఎకరాల ఫామ్ హౌస్ ఎలా కట్టారంటూ అని ప్రశ్నించారు. అలాగే, జగదీశ్వర్ రెడ్డికి సూర్యాపేట కలెక్టర్ కార్యాలయం చుట్టూ 150ఎకరాల భూములు ఎలా వచ్చాయిని నిలదీశారు.

**100 రోజుల్లోనే అన్ని హామీలు అమలు చేస్తాం :**

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను 100రోజుల్లో అమలు చేసి తీరుతామని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చెప్పారు. ఇక 200 యూనిట్ల కరెంట్..100 రోజుల్లో ఇచ్చి.. హామీ నిలబెట్టుకుంటామన్నారు. తెలంగాణ ఉద్యమంలో దళితుణ్ణి సీఎం చేస్తా అని చెప్పిన కేసీఆర్ ఏం చేశారని, అంటూ దళితుణ్ణి సీఎం చేయకపోతే మెడ మీద తల నరుక్కుంటానని అన్న ఆయన 9ఏండ్లు తల నరుక్కున్నారా..? అని ఆయన ప్రశ్నించారు. కేసీఆర్ దోపిడీతో.. తాము ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయలేకపోయామన్నారు. నిరుద్యోగ భృతి ఇస్తా అన్న కేసీఆర్ ఇవ్వలేదని గుర్తు చేశారు.. నిరుద్యోగులను బీఆర్ఎస్ మోసం చేసిందని, పదేళ్లు వారికి ఉద్యోగాలు ఇవ్వకుండా తీవ్ర ఇబ్బందులకు గురి చేసిందని ఫైర్ అయ్యారు.

# బ్రిటీష్ పాలకుల గుండెల్లో నిద్రించిన నేతాజీ


- యువత దేశభక్తిని పెంచుకోవాలి
- ఏబివిపి పెద్దపల్లి జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్



**టీ మీడియా, జనవరి 23, పెద్దపల్లి:** మరణం లేని మహావీరుడు, భరత మాత ముద్దుబిడ్డ నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్ఫూర్తిగా దేశంకోసం యువత తెగించి పోరాడాలని అఖిల భారతీయ విధ్యార్థి పరిషత్ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్ పిలుపునిచ్చారు. నేతాజి 127వ జయంతిని పురస్కరించుకొని మంగళవారం ఏబివిపి పెద్దపల్లి నగర శాఖ ఆద్వర్యంలో పరాక్రమ దివస్ ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నేతాజీ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, భారత స్వాతంత్ర్య ఉద్యమంలో బ్రిటీష్ పాలకుల గుండెల్లో సింహం వలే నిద్రించారని తెలిపారు. నాకు రక్తాన్నివ్వండి, మీకు దేశాన్నిస్తాను అంటూ యువతలో స్వతంత్ర్య కాంక్షను రగిలించిన స్ఫూర్తిప్రధాతగా అభివర్ణించారు. జైహింద్ నినాదంతో నరనరాన దేశభక్తిని నింపి, అజాద్ హింద్ ఫౌజును స్థాపించిన నేతాజీ చరిత్రను ప్రతీ ఒక్కరు తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్ నగర కార్యదర్శి అజయ్, జోనల్ ఇన్చార్జ్ అరవింద్, నాయకులు సాయి తేజ, శ్రీ దత్త, గణేష్, మధుకర్, బన్నీ, అభిరామ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# పుట్టిన ఊరు కోసం సహాయం..

**-పాఠశాలలో 60 లక్షలతో సైన్స్‌ల్యాబ్ ఏర్పాటు**



**టీ మీడియా, జనవరి 23, మెదక్ :**తాను పుట్టి పెరిగిన సమాజానికి తిరిగి ఏదైనా ఇవ్వాలనే ఉద్దేశంతో, మెదక్ జిల్లా మాసాయిపేట మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో అత్యాధునిక సైన్స్ బ్లాక్, లైబ్రరీ భవనాన్ని డాక్టర్ మాధవిరెడ్డి, ఆమె భర్త డాక్టర్ శ్రీకాంత్ మండుమాల నిర్మించారు. మాసాయిపేట గ్రామానికి చెందిన రైతు దంపతులు అంతిరెడ్డిగారి కేశవరెడ్డి, రామలక్ష్మి దంపతుల కుమార్తె డాక్టర్ మాధవి.పుట్టిన ఊరు కోసం సహాయం.. పాఠశాలలో 60 లక్షలతో సైన్స్‌ల్యాబ్ ఏర్పాటు..వేరే దేశాల్లో ఉంటు పుట్టిన ఊరిని మరచిపోతున్న ఈరోజుల్లో%ూ%కొంతమంది మాత్రము తాము ఎక్కడ ఉన్నా కూడా పుట్టిన ఊరి కోసం ఏదో చేయాలని ఆలోచిస్తున్నారు%ూ%ఎంతో కొంత సహాయం చేస్తూ ఊరు అభివృద్ధికి పాటు పడుతున్నారు..ఆ కోవలోకే వస్తారు డాబీమాధవి.. తాను పుట్టి పెరిగిన సమాజానికి తిరిగి ఏదైనా ఇవ్వాలనే ఉద్దేశంతో, మెదక్ జిల్లా మాసాయిపేట మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో అత్యాధునిక సైన్స్ బ్లాక్, లైబ్రరీ భవనాన్ని డాక్టర్ మాధవిరెడ్డి, ఆమె భర్త డాక్టర్ శ్రీకాంత్ మండుమాల నిర్మించారు. మాసాయిపేట గ్రామానికి చెందిన రైతు దంపతులు అంతిరెడ్డిగారి కేశవరెడ్డి, రామలక్ష్మి దంపతుల కుమార్తె డాక్టర్ మాధవి..గత కొన్ని సంవత్సరాలుగా యూకే లో ఉంటున్నారు..ఇటీవలే మధవి మూడేళ్ల క్రితం మాసాయిపేట గ్రామంలో ఉన్న పాఠశాలను సందర్శించారు.. వివిధ సంస్థల సహకారంతో అణగారిన వర్గాల కోసం పనిచేస్తున్న డాక్టర్ మాధవి ప్రాథమిక పాఠశాలకు పెయింటింగ్ వేయడంతో పాటు ఫర్నిచర్, స్పోర్ట్స్ మెటీరియల్, సైన్స్ ల్యాబ్ పరికరాలను విరాళంగా ఇచ్చారు..అనంతరం పాఠశాలలోని ఉపాధ్యాయులు,విద్యార్థులతో చర్చించిన డాక్టర్ మాధవి లైబ్రరీ అండ్ సైన్స్ ల్యాబ్ కోసం బిల్డింగ్ బ్లాక్ చేపట్టాలని నిర్ణయించారు..స్థానిక స్వచ్ఛంద సంస్థ డాక్టర్ సుగుణ రామ్ మోహన్ ఎడ్యుకేషనల్ సొసైటీ, యూకేకు చెందిన లయన్స్ క్లబ్ ఆఫ్ ఎన్ఫీల్డ్, ఎంపవర్మెంట్ త్రూ ఎడ్యుకేషన్, శాంత ఫౌండేషన్ అనే మూడు అంతర్జాతీయ స్వచ్ఛంద సంస్థలతో కలిసి ఆమె ఈ పనిని చేపట్టారు..ఆరు నెలల్లో పనులు పూర్తయ్యాయి.

## సర్పంచుల పదవీకాలం ముగియనుంది: పెద్దపెల్లి ఎంపీడీవో రాజు

**టీ మీడియా, జనవరి 23, పెద్దపల్లి :** ఈనెల 31 వ తేదీతో సర్పంచుల పదవీకాలం ముగుస్తున్నందున, ఎన్నికల నిర్వహణ జాప్యం కారణంగా, జిల్లా కలెక్టర్ మౌఖిక ఆదేశాల మేరకు, పెద్దపల్లి మండలంలోని 30 గ్రామ పంచాయతీలలో ఫిబ్రవరి 1 నుంచి ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో గ్రామ పంచాయతీల పాలన నిర్వహించబడుతుందని పెద్దపల్లి ఎంపీడీవో రాజు తెలిపారు.

# గ్రూప్-1 దరఖాస్తు స్వీకరణకి గడువు పొడిగింపు




**టీ మీడియా, జనవరి 23, విజయవాడ:** రాష్ట్ర స్థాయిలో అత్యున్నత సర్వీసులైన గ్రూప్-1 పోస్టుల భర్తీకి ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే. అయితే తాజాగా గ్రూప్-1 దరఖాస్తుల స్వీకరణకు గడువు పొడగిస్తున్నట్లు ఏపీపీఎస్సీ మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొంది. ఈ నెల 28 వరకు పొడిగించినట్లు తెలిపింది. కొత్త అభ్యర్థులు తొలుత కమిషన్ వెబ్‌సైట్‌లో తమ ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ చేసుకుని, ఓటీపీఆర్‌తో దరఖాస్తు చేసుకోవాలి.ప్రిలిమినరీ పరీక్ష ఆబ్జెక్టివ్ తరహాలో మార్చి 17న ఆఫ్‌లైన్‌లో నిర్వహించనున్నట్టు సర్వీస్ కమిషన్ పేర్కొంది. కమిషన్ ప్రకటించిన గ్రూప్-1 విభాగంలో 9 డిప్యూటీ కలెక్టర్లు, 18 అసిస్టెంట్ ట్యాక్స్ కమిషనర్స్ పోస్టులు, 26 డిప్యూటీ పోలీస్ సూపరింటెండెంట్స్, ఆర్టీవో, గ్రేడ్-2 మున్సిపల్ కమిషనర్స్, జిల్లా బీసీ సంక్షేమ వంటి ఉన్నత స్థాయి పోస్టులు ఉన్నాయి. గ్రూప్ 1 ప్రిలిమ్స్‌లో రెండు పేపర్లు సైతం ఆఫ్‌లైన్‌లో ఆబ్జెక్టివ్ విధానంలోనే నిర్వహించనున్న విషయం తెలిసిందే

# మహువా మొయిత్రాపై ఆరోపణల కేసులో న్యాయవాదికి సమన్లు



**టీ మీడియా, జనవరి 23, న్యూఢిల్లీ :** టిఎంసి నేత మహువా మొయిత్రా అవినీతి ఆరోపణలపై మంగళవారం సుప్రీంకోర్టు న్యాయవాది జై అనంత్ దేహద్రారుకి సిబిఐ సమన్లు జారీ చేసింది. గురువారం సిబిఐ ఎదుట విచారణకు హాజరుకావల్సిందిగా పేర్కొంది. నగదు తీసుకుని ప్రశ్నలు అడిగారన్న ఆరోపణలపై ఎథిక్స్ కమిటీ నివేదికను అనుసరించి గతేడాది లోక్‌సభ నుండి మహువా మొయిత్రాను బహిష్కరించిన సంగతి తెలిసిందే. పార్లమెంటులో ప్రశ్నలు అడిగేందుకు పారిశ్రామికవేత్త హీరానందాని నుండి మొయిత్రా రూ.2 కోట్ల నగదుతో పాటు ఖరీదైన బహుమతులను తీసుకున్నారని బిజెపి ఎంపి నిషికాంత్ దూబే ఆరోపించారు. ఆమె పార్లమెంట్ లాగిన్ వివరాలను దుబారు నుండి యాక్సెస్ చేశారని ఆరోపణలు వచ్చాయి. దీనిపై దర్యాప్తు చేపట్టిన ఎథిక్స్ కమిటీ.. మహువా మొయిత్రాతో పాటు ఆమెపై ఫిర్యాదు చేసిన నిషికాంత్ దూబే, న్యాయవాది దెహద్రారును కమిటీ విచారించింది. నిబంధనలకు విరుద్ధంగా తన పార్లమెంట్ లాగిన్ వివరాలను బయటి వ్యక్తులకు ఇచ్చినట్లు కమిటీ నిర్ధారించింది. ఈ క్రమంలోనే ఆమెను లోక్‌సభ నుంచి బహిష్కరిస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు.

# మిషన్ భగీరథ నీరు లేక ఇబ్బందులు పడుతున్నామని రోడ్డెక్కిన మహిళలు



**టీ మీడియా, జనవరి 23, పెద్దపల్లి:** పెద్దపల్లి పట్టణంలోని చీకు రాయి రోడ్డులో గల తొమ్మిదో వార్డులో మిషన్ భగీరథ నీళ్లు లేక ఇబ్బందులు పడుతున్న వార్డు ప్రజలు... పెద్దపెల్లి జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పరిధిలోని 9వ వార్డులో మంగళవారం ఉదయం చైతన్య కాలనీ ఒకటి. చైతన్య కాలనీ రెండు. ఇస్లాంపుర కాలనీలో మిషన్ భగీరథ పైప్ లైన్ వేసినప్పటినుండి కూడా నీళ్లు రావడంలేదని రోడ్డెక్కి నిరసన తెలిపిన మున్సిపల్ వార్డు మహిళలు, ప్రజలు.. ఈ సందర్భంగా మహిళ మస్తానీ.. ఎండీ జుబేర్. మాట్లాడుతూ మిషన్ భగీరథ మొదలుకొని ఇప్పటివరకు నీళ్లు రావడంలేదని, స్థానిక ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు చెప్పినా కూడా పట్టించుకోవడంలేదని, రానున్న ఎండాకాలంలో నైనా మాకు స్వచ్ఛమైన నీరు అందించి మా వార్డు ప్రజలను ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మస్తానీ భారతమ్మ. సాజియా. ఫర్జానా. కనకమ్మ.జుబేర్ ఎండి రావుఫ్.ముజ్జు.సాగర్. కిరణ్. సత్తయ్య. సురేష్. రాజేశం. శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# నరసరావుపేట వైసిపి ఎంపీ రాజీనామా



**టీ మీడియా, జనవరి 23, అమరావతి :** ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి మరో షాక్ తగిలింది. ఆ పార్టీకి చెందిన నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు రాజీనామా చేశారు. పార్టీ ప్రాథమిక సభ్యత్వంతో పాటు ఎంపీ పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. కొంతకాలంగా పార్టీలో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు శ్రీకృష్ణదేవరాయలు తెలిపారు. పల్నాడు ప్రజలు తనను ఎంతో ఆదరించారని ఆయన పేర్కొన్నారు. గత ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించారని గుర్తుచేశారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం తనవంతుగా కృషి చేశానని స్పష్టం చేశారు. ఏ పార్టీలో చేరే అంశంపై స్పష్టత ఇవ్వలేదు. దీనిపై రేపోమాపో స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# హేమంత్ సోరెన్‌కు మరోసారి ఈడీ నోటీసులు



**టీ మీడియా, జనవరి 23, న్యూఢిల్లీ:** మనీలాండరింగ్ కేసులో జార?ండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌కు ఈడీ మరోసారి నోటీసులు జారీచేసింది. ప్రివెన్షన్ ఆఫ్ మనీలాండరింగ్ యాక్ట్ కింద స్టేట్‌మెంట్ రికార్డింగ్ ఇంకా పూర్తికాలేదని.. మరోసారి ప్రశ్నించాల్సి ఉందని పేర్కొంది. ఈ నేపథ్యంలో జనవరి 27 నుంచి 31లోగా జోనల్ ఆఫీస్‌కు రావాలని అందులో పేర్కొంది. ఇదే కేసులో ఈ నెల 20న ఈడీ సుదీర్ఘంగా ప్రశ్నించిన విషయం తెలిసిందే. గత శనివారం రాచీలోని సీఎం అధికారిక నివాసానికి చేరుకున్న ఈడీ అధికారులు.. సుమారు 7 గంటలపాటు ప్రశ్నల వర్షం కురిపించారు. ఆయన స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేశారు. జార?ండ్‌లో భూమి యాజమాన్యాన్ని అక్రమంగా మార్చే భారీ మాఫియాకు సంబంధించిన స్కామ్‌పై ఈడీ దర్యాప్తు చేస్తున్నది. ఈ కేసుకు సంబంధించి ఇప్పటికే 14 మందిని ఈడీ అధికారులు అరెస్ట్ చేశారు. 2011 బ్యాచ్ ఐఏఎస్ అధికారి, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టర్‌గా, రాంచీ డిప్యూటీ కమిషనర్‌గా పనిచేసిన రంజన్‌ను కూడా ఈ కేసులో అరెస్ట్ చేశారు. కాగా, భూ కుంభకోణానికి సంబంధించిన కేసులో జార?ండ్ సీఎం హేమంత్ సోరెన్‌కు ఈడీ ఇప్పటికే ఏడుసార్లు సమన్లు జారీ చేసింది.

# శ్రీ హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన పెద్దపెల్లి ఎమ్మెల్యే



**టీ మీడియా, జనవరి 23, పెద్దపల్లి:** పెద్దపెల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్ మండలం, రాయపేట గ్రామంలోని శ్రీ. హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయంలో 101 కొబ్బరికాయలు కొట్టి మొక్కలు తీర్చుకున్న పెద్దపల్లి శాసనసభ్యులు. చింతకుంట విజయరమణ రావు. అనంతరం ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో కాల్వశ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్ మరియు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.